
# ఆడ మనసు

ఎ. రమశాస్త్రి



''నన్నేలె కొనసగాడు వస్తాడట...
వాడు అన్నిటా బహు గొప్ప నంటున్నాడంట...'

సుధ హాల్లోకొచ్చి ట్రాన్సిస్టర్ వాల్యూమ్ హెచ్చించింది. 'అమ్మాయి, సుధా! సాయంత్రం వివా ఫ్రెండ్స్‌తో ఏం ప్రోగ్రాం పెట్టుకోకు. ఆ గుంటూరు సంబంధం వాళ్ళు వస్తారుట నిన్ను చూడ్డానికి!''

సావిత్రి వంటింట్లోంచి హాల్లోకొస్తూ అంది.

''ఏవి టి? ఇంకో బేచా?''

''బేచ్ అంటావేమిటి అమ్మాయి? ఏదో ఒక సంబంధం కుదిరితే నీ పెళ్ళి చేసేద్దామని కదా ఈ తాపత్రయం అంతాను. నాన్నగారు రిటైర్ కూడా అయ్యారాయె'' అంది సావిత్రి.

''అమ్మా! ఐ డూ ఎగ్రీ విత్ యూ. కాని ఏడీ ఆ మూడు ముళ్ళు వేసే హీరో రాండే?''

''చూడవయ్యా, ఎలా మాట్లాడుతుందో?'' అంది సావిత్రి అక్కడే కూచున్న నాతో.

''సుధకి పెళ్ళి కాలేదే అని బెంగ అక్కర్లేదమ్మా మీకు. రాజాలాంటి సంబంధం కుదుర్తుంది— చూస్తూ ఉండు'' అన్నాను.

సుధ తల్లి దగ్గర అలా మాట్లాడిందంటే— ఆ స్వతంత్రం ఉంది సుధకి.

''ఆ సావిత్రమ్మ మరీను. ముద్దుల కూతురంటూ నెత్తి మీద పెట్టుకుంటుంది. లేకపోతే, ఒకటా, రెండా—డజను పైగా సంబంధాలు చూశారు. కొన్ని తల్లికి నచ్చకా—ఏవీ ఆ కూతురికి నచ్చకాను. మెడలు వంచి కట్టబెట్టక,ఇష్టాలుట— ఇష్టాలు. ఆడదానిగా పుట్టాక ఇవన్నీ పెట్టుకుంటే ఎలా కుదురుతుందమ్మా?'' అని వూళ్ళోవాళ్ళు అంటారు. కానీ సావిత్రమ్మ, సుధ అభిప్రాయాలు వేరు. వాళ్ళకి బంధువుగా, ఆప్తమిత్రుడుగా నాకు వాళ్ళిద్దరి అభిప్రాయాలూ, కోరికలూ బాగా తెలుసు.

సుధ సావిత్రి, పురుషోత్తమరావుల కొకే ఒక్క కూతురు. కొడుకు మధు ఒక్కడే మద్రాసులో చదువుతున్నాడు. మధు సుధ కంటె ఏడాది చిన్న.

చిన్నప్పటినించీ సుధ స్వతంత్రంగా పెరిగింది. దేనికి అంక్ష పెట్టేవారు కాదు.

''అది కాదు బాబాయి! నేను పక్కింటి వానుతో రెండో ఆట సినిమాకి వెళ్ళానే అనుకో—మా అమ్మా నాన్నా అబ్జెక్ట్ చెయ్యరు. ఎందుకంటే వాళ్ళకి నా మీద పూర్తి నమ్మకం ఉంది. మొన్న మా హైద్రాబాద్ పిన్ని ఇక్కడి కొచ్చినప్పు డేమందో తెలుసా?—'ఏమిటే సావిత్రీ? కూతుర్ని అలాగేనా తిరగనివ్వడం? రాత్రి 8 అయినా కొంపకి చేరదేం? ఇదే నా కూతురైతేనా—సాయంత్రం 6 తర్వాత గుమ్మం దాటనీయను'—సాయంత్రం 6 తర్వాత కూతురు బయటకెళ్తే ఎవరితోనైనా లేచి పోతుందేమోనని మా పిన్ని భయం''—అలాంటి సుధకి ఒక పట్టాన ఏ సంబంధం నచ్చలేదంటే వింతకాదు.

ఒకసారి ''పెళ్ళంటూ చేసుకోవాలి అంటే సందిరి గుంజనైనా చేసుకోవచ్చు. కాని—పెళ్ళి చేసుకోవడం

## ఉమేష్ యోగదర్శన్ (2వ భాగము)

రచయిత : యోగిరాజ్ శ్రీ ఉమేష్ చంద్రజీ

ఇంగ్లీషు మరియు హిందీ ప్రతులు: వెల: రు. 30 — పోస్టేజి రు. 4 — అదనము.

ఇది యోగమును గురించిన ఒక ఉత్తమ గ్రంథము. 'ప్రాణాయామం' (శ్వాస నిరోధము) మనోనిగ్రహము, ఏకాగ్రత, మననం మరియు 'సమాధి' (దివ్యస్థితి) యొక్క వివిధ స్థాయిల వంటి విషయముల గురించి తేటతెల్లమైన భోగట్టాను స్పష్టమైన బొమ్మలతో ఇస్తున్నది.

రచయిత యొక్క స్వానుభవం ఆధారంగా వ్రాయబడిన ఈ పుస్తకం ఎవరుకాని తనలోని "కుండలినీశక్తి"ని ఎట్లు మేల్కొల్పగలుగునదీ తెల్పుచున్నది. వ్రాయండి లేదా విచ్చేయండి.

శ్రీ రామతీర్థ యోగాశ్రమం,

దాదర్. సెంట్రల్ రైల్వే స్టేషను సమీపమున బొంబాయి-400 014

## ఇంటర్‌నేషనల్ మోడెల్



5" రవ్వలు ఆటోమాటిక్ పిస్తోలు. 200 రవ్వలు మరియు తోలుకేసు ఉచితం లైసెన్సు అక్కరలేదు

దొంగల, వన్యమృగముల బారి నుంచి మిమ్ము రక్షించుకొనండి. ప్రయాణంలో ఉపయోగకరమైనది. కళ్ళు చెదరగొట్టే మెరుపు తక్కువతో ఇది పెద్ద ధ్వని చేస్తుంది. బలిష్టమైన సరుకుతో ఆధునిక సాంకేతిక పద్ధతులతో తయారు చెయ్యబడింది.

వెల రు. 64—50. అదనపు రవ్వలు రు. 3/— లకు నూరు. పోస్టేజి 7/— అదనం.

CANON SALES - 201 CHHAPETI, ALIGARH 202001.

## ఒక్క మాటలో!

ఆనంద జ్యోతి

సచిత్ర వార పత్రిక

ఇంటింటికీ ఆనందజ్యోతి

ప్రముఖుల సీరియల్స్... కథలు... వైవిధ్యం గల శీర్షికలతో సాటిలేని సచిత్ర వార పత్రిక ఆనంద జ్యోతి!

ఏజెంట్లు లేని చోట ఏజెంట్లు కావలెను.

మేనేజర్,
ఆనంద జ్యోతి సచిత్ర వారపత్రిక,
పో.బా.నెం: 387,
విజయవాడ-2

అంటే నాకు వచ్చిందనుకున్న అమెరికన్ జార్జెట్ చీర కొనుక్కోవడం—నచ్చకపోతే మూల పారెయ్యడం కాదు కదా! నన్ను చూడడానికి వచ్చిన వాళ్ళని నువ్వూ చూశావు కదా. చాలా మంది తల్లి చాటు బిడ్డలుగా—ఇంకొంతమంది తండ్రి చాటు బిడ్డలుగా ఉన్నారే తప్ప" అంది సుధ.

"అలా ఉంటే తప్పేమిటి సుధా? నువ్వూ మీ అమ్మా నాన్నని కాదనవుగా ఎందులోనూ!" అన్నాను నేను.

"రైటే. కాని నాకు నచ్చని విషయం ఏదైనా ఉంటే వాళ్ళతో ఖచ్చితంగా చెప్పేస్తాను. నా మనసుకి నచ్చిందీ అంటే ఆ పని చేసి తీరుతాను. కాని వీళ్ళలా కనిపించరే. రేప్పొద్దున్న కాపరానికి వెళ్ళాక 'అమ్మా, అమ్మా. నా పెళ్ళాం చీర కొని పెట్టమంటూందే? కొని పెట్టనా?' అనే మొగుణ్ణి కట్టుకునే కంటే నరకం ఉంటుందా బాబాయి?"

"పెళ్ళి చూపులు జరిగే పావు గంటలో నీ కివన్నీ ఎలా తెలుస్తాయి సుధా? నీ జడ్జిమెంటు తప్పు కావడానికి అవకాశం లేదంటావా?"

"తప్పు కావచ్చు. అన్నిట్లో కాదు. నా జడ్జిమెంటు తప్పయి ఒకటి, రెండు మంచి సంబంధాలు తప్పిపోయినా ఫరవాలేదు. కాని నా ఇన్‌స్టింక్టు చెబుతున్నా—పెళ్ళి చేసుకోవాలి కాబట్టి నూతిలోకి దిగడం నా కోరిక కాదు."

• • •

ఇంకోసారి...

"కొంత మంది చెబుతారు చూడు. డబ్బు నేం చేసుకుంటాం? అభిమానం ఉండాలి ప్రేమానురాగాలు ఉండాలి. డబ్బు లేందే ప్రేమ ఎలా ఉంటుందో అర్థం కాదు. రేప్పొద్దున్న పిల్లాడి పాల డబ్బాకి ఎల్లుండికూడా డబ్బు లేని దంపతులకి శరత్కాలపు వెన్నెల రాత్రులు ఏ విధంగా సాయం చేస్తాయి? అలా అని డబ్బే ప్రధానం కాదనుకో. బట్, నెసిసిటీస్‌ని మీట్ చేస్తూ ఒక మాదిరి సౌకర్యాలు పొందగలిగేంత వరకైనా డబ్బు ఉండాలి కదా."

అలాంటి సుధకి సంబంధం తీసుకు రావడం కొంచెం కష్టమే అయింది. సుధకి సంబంధాలు చూస్తూనే ఉన్నారు. సావిత్రి పురుషోత్తమరావుల పేషన్స్‌కి ఎండ్ పాయింట్ దగ్గర లోనే ఉందనిపించింది.

ఆ మధ్య సుధ అన్నది:

"ఏమిటో బాబాయి. అమ్మా, నాన్నని చూస్తే జాలేస్తోంది. వాళ్ళని చూసినప్పుడు ఏదో ఒక సంబంధం ఒప్పేసుకుందామా అనిపిస్తోంది. కాని ఎక్కడ నేను అలా ఒప్పేసుకుంటానో అని కొన్ని వాళ్ళు తిప్పి పంపేస్తున్నారు. పెళ్ళి కాలేదన్న దిగులు లేపోయినా వాళ్ళని చూస్తేనే దిగులుగా ఉంది."

తరవాత చాలా రోజుల వరకూ వాళ్ళింటికి వెళ్ళడం పడలేదు నాకు. ఇంట్లో అడుగు పెట్టగానే సావిత్రి చెప్పింది.

"సుధకి సంబంధం కుదిరిందోయి. నిన్ననే తాంబూలాలు పుచ్చుకున్నాం."

"అరె! ఎప్పుడు? నాకు తెలీనే లేదే. ఇంతకీ ఎవరు?"

"వాళ్ళది విశాఖపట్నం. ఏమిటోనోయి ఈ సంబంధాని కొప్పుకుంది. నా కేమిటో అంతంత మాత్రంగానే ఉంది. పిల్లాడు బి. ఎ. చదివాడు. విశాఖపట్నంలో ఒక బుక్ షాపు, ఒక ఫ్యాన్సీ స్టోరూ ఉన్నాయట. తండ్రి లేడు. ఇతనూ, తల్లీ ఉంటారుట. పిల్లాడి చెల్లెలు పెళ్ళయి కాపరాని కెళ్ళిందిట. హైద్రాబాద్‌లో ఇచ్చారుట అమ్మాయిని . . ."

వివరాలన్నీ ఏకరువు పెట్టేసింది సావిత్రమ్మ.

"సుధ లేదా?"

"లేదు. వాళ్ళ నాన్నగారితో బజారు కెళ్ళింది."

• • •

సుధ పెళ్ళి బాగానే జరిగింది. పెళ్ళి కొడుకు సన్నగా, పొడుగ్గా ఉన్నాడు చామన చాయ, సావిత్రి చెప్పిన మాటలు గుర్తొచ్చాయి. సుధ సెలెక్షన్‌లో వంక పెట్టడాని కేమీ లేదనిపించింది.

• • •

రెండు మూడుసార్లు వాళ్ళింటి కెళ్ళినప్పుడు "సుధ దగ్గర్నుంచి ఉత్తరాలు వస్తున్నాయా?" అని అడిగాను. వస్తున్నాయట—బాగానే ఉందిట.

ఒకరోజు ఇంటికి కబురొచ్చింది, వీలుంటే ఒకసారి కనబడి వెళ్ళమని. ఏదో ఉందనుకున్నాను. సుధ వచ్చిందేమో ననుకున్నాను. రాలేదు.

సావిత్రీ, పురుషోత్తమరావూ హాల్లో కూచు న్నారు.

"ఏమిటి ఈ మధ్య కనబడటం లేదు." సావిత్రి అడిగింది.

"ఏదో ఆఫీసు పని. ఏమిటి సంగతి?"

"ఏం లేదు—సుధ గురించే."

"ఏం జరిగింది?"

"ఈవిడ మొన్ననే సుధా వాళ్ళింటికి వెళ్ళి వచ్చింది. సారాంశం ఏమిటంటే, ఈవిడకి అల్లుడి ప్రవర్తన ఏం నచ్చలేదు." పురుషోత్తమరావు అందుకున్నాడు.

"నచ్చమంటే ఎలా నచ్చుతుందయ్యా! రోజూ తాగి అర్ధరాత్రి కొంపకి చేరతాడు. పేకాట ఒకటి. నేనున్న నాలుగు రోజులూ కాస్త పెందరాళే వచ్చే వాడనుకో. కాని రోజూ ఇదే వరసట. దాన్ని అడిగితే ఏం చెప్పదు. దానికి చీమ కుట్టినట్టయినా లేదు! అదే ఆశ్చర్యం! కాస్త చెప్పి చూడవే అంటే— 'ఏమిటమ్మా చెప్పడం?' అంటుంది. మనం ఏదో ఒకటి చెయ్యాలి."

"ఏం చెయ్యాలి? అబ్బాయి! నువ్వు తాగుడూ—పేకాటా మానేస్తావా—లేక పిల్లని తీసుకెళ్ళి పొమ్మంటావా ? అని అడగాలా?"— పురుషోత్తమరావు అన్నాడు.

"లేకపోతే పిల్ల కాపురం చెడిపోతూంటే చూస్తూ ఊరుకుంటామా?"—అంది సావిత్రి.

"పిల్ల కాపురం చెడిపోవటం ప్రసక్తి ఇక్కడ ఎందుకొచ్చిందో అర్థం కావడం లేదు.. అతను సుధని సరిగానే చూసుకుంటున్నాడు గదా!" అన్నాను.

"పేకాటాడి, తాగి ఇంటికొచ్చే మొగుడు

ప్రదక్షిణం

నిన్న గెలుపుకోసం
వినాయకుడి చుట్టూ
ప్రదక్షిణాలు
నేడు సీట్లకోసం
నాయకుడి చుట్టూ
ప్రదక్షిణాలు !

- ఎల్లోరా

పెళ్ళాన్ని సరిగ్గా ఎలా చూసుకుంటాడోయి?" సావిత్రమ్మకి కోపం వస్తూంది.

"సుధ ఎప్పుడొస్తూంది?"—అసలు ప్రాబ్లమ్ అంటూ ఉంటే దాని సొల్యూషన్ వీళ్ళిద్దరితో మాట్లాడితే రాదనిపించింది.

"వచ్చే నెల మొదటి వారంలో వస్తూంది. పండగలు కదా!" అంది సావిత్రి.

* * *

సుధ వచ్చి మూడు రోజులయినా సుధతో మాట్లాడడం పడలేదు. సుధని రిసీవ్ చేసుకోవ డానికి స్టేషన్‌కి వెళ్ళినప్పుడు సుధ ఫిజికల్లీ ఎట్‌లీస్ట్ చాలా మారిపోయి ఉంటుందనుకున్నాను. నా ఊహ తప్పు కావడానికి చాలా స్కోప్ ఉంది. నాకు సావిత్రి చెప్పింది తప్ప వేరే ఇన్‌ఫర్‌మేషన్ లేదు కదా!

సుధ పెళ్ళి కాకముందెలా ఉందో ఇప్పుడూ అలాగే ఉంది. పోతే—కొత్తగా పెళ్ళయిన వాళ్ళ కుండే హుందాతనం ఎక్స్‌ట్రాగా ఉంది. నేను ఊహించినట్టుగా సుధ కళ్ళ కింద గీతలూ—పర ధ్యాన్నంగా సమాధానాలివ్వడం — అప్పుడప్పుడు ఈ లోకంలో కొచ్చి మాట్లాడుతున్న దాంట్లో సడెన్ ఇంట్రెస్ట్ చూపించడం వగైరా ఏం లేవు.

నేను సుధతో మాట్లాడదామని చేసిన ప్రయ త్నాలు సుధ వచ్చిన నాలుగో రోజున సఫలమయ్యాయి. సుధా, నేనూ వాళ్ళింటి హాల్లో కూచున్నాం.

"సుధా, నీతో కొంచెం మాట్లాడాలి. మా ఫ్రెండ్స్ వస్తారనీ, ఏదో పనుందనీ చెప్పకు."

"బాబాయ్! నువ్వు నాతో ఏం మాట్లాడ దలుచుకున్నావో నాకు తెలుసు. ఈ మూడు రోజులూ నేను ఆ విషయం మాట్లాడకుండా ఎవాయిడ్ చేస్తున్నా ననుకున్నావు కదూ. ఎవాయిడ్ చెయ్యడం కాదు—సింప్లీ అది అంత ఇంపార్టెంట్ విషయం అని నేను అనుకోలా. అంతే. నా మొగుడు తాగుతాడు. పేకాడతాడు. ఇంతేకదా. ఇక్కడ నన్ను కొన్ని వేరే విషయాలు చెప్పనియ్యి. నా ఫ్రెండ్ ఒకమ్మా యుంది. పెళ్ళయింది. పిల్ల లున్నారు. దాని భర్త చాలా మంచివాడు. దాని పెళ్ళి కాక ముందే ఆయన ఇంట్లో ఫ్రిజ్, ఎయిర్‌కూలర్, ఒక స్కూటరూ, లావుపాటి బాంక్ బాలన్సూ ఏర్పాటు చేసుకున్నాడు. ఆయన కంటే ఐడియల్ బ్రైడ్‌గ్రూం దొరుకుతా డంటావా? అందరూ నా ఫ్రెండ్ చాలా లక్కీ అన్నారు. ఇప్పటికీ అదే అంటారు. దాని దైనందిన జీవితంలో ఏం జరుగుతుందో వీళ్ళకి తెలీదు. ఆ ఐడియల్ హజ్బెండ్‌కి ఐడియల్ లైఫ్ కావాలి. పెళ్ళాం అంటే పిల్లల్ని కనడం—"ఒసేయ్" అనే ఒక్క పిలుపుకే పరుగెత్తుకు రావడం వగైరా కాక స్నానం చేసేటప్పుడు వీపుకూడా తోమాలి. అండ్ మైండ్‌యూ. హి ఈజె వైస్ మాన్. రియల్ జెంటిల్మన్. తాగడం మాట దేవు డెరుగు. సిగరెట్ తాగే వాళ్ళంటేనే అసహ్యం.

ఒకసారి డైనింగ్ టేబిల్ దగ్గర ఆయన ఏదో అన్నాడు. పాపం, మా ఫ్రెండ్ వినిపించుకో లేదు. అంతే—జగ్గుతో నీళ్ళన్నీ నెత్తిన కుమ్మరించాడు. వారం వారం టంచనుగా కారులో సినిమాకి తీసు కెళతాడు.

నా భర్త తాగుతాడు కాని నన్నెంతో అపు రూపంగా చూసుకుంటాడు. చాలామంది కన్నా నా భర్త ఎంతో మంచివాడు. తాగితేనేం? ఇంకో విషయం ఉంది. ఇప్పు డాయన ఇంట్లోనే తాగుతారు—అదీ లిమిటెడ్‌గా.

ఇకపోతే పేకాట గురించి-నాకు తెలిసిన ఇంకొకర్ని గురించి చెబుతాను. విను. ఆయనకి లాటరీ టిక్కెట్ల పిచ్చి, తన పేరుతో, పెళ్ళాం పేరుతో, పిల్లల పేరుతో అన్ని రాష్ట్రాల లాటరీ టిక్కెట్లూ కొంటా డాయన. రూపాయతో లక్ష రూపాయలు కొందా మన్న ఆశ కన్నా పేకాట ఆడడం ఘోరమేమీ కాదు బాబాయి. ఆయన పేకాట ఆడడం వలన మేం బికార్లం అయిపోలేదు. నన్నాయన వీధిలోనూ నుంచో పెట్టలేదు. వీధిలో నుంచో పెట్టినట్లు మాట్లాడే చాలామంది ఆదర్శ పురుషుల కన్నా నా భర్త ఏ విధంగా హీనం? పోతే ఇప్పుడు పేకాటలో ఆయన డబ్బు పోగొట్టుకుంటున్నారే అన్న చింతకూడా లేదు. ఎందుకంటే, ఆయన పేకాట పార్ట్నర్ ఒక్కరే—నేను." ★

జంట—

చిత్రం — ఎస్. మురళీధర రావు

